ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16
జనగామ
సోమవారం 28, ఆగస్టు 2017

నేడు కేయూకు 'న్యాక్'



కేయూ పరిపాలనా భవనం

- పర్యటించనున్న బృందం
- ముస్తాబైన వర్సిటీ క్యాంపస్..
- ముగ్గులతో స్వాగతం
- సకల విభాగాలు సన్నద్ధం

సెంటర్ స్ప్రెడ్‌లో...

అక్రమాలకు చెక్



- ఇక పకడ్బందీగా పత్తి విక్రయాలు
- ధరల నియంత్రణకు చర్యలు
- పత్తి రైతులకు గుర్తింపుకార్డుల జారీకి చర్యలు
- నామ్ విధానం అమలు
- జిల్లాలో 5 లక్షల క్వింటాళ్లకు పైనే అమ్మకాలు

వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు దళారులను నియంత్రించి పత్తి అమ్మకాలు ఇక పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఈ సీజన్‌లో పత్తి రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు క్రయవిక్రయాలను జాతీయ మార్కెటింగ్ విధానం(నామ్) పద్ధతిన నిర్వహించాలని ఆదేశించింది. దీంతో జనగామ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం రైతులు ఎంతమంది, అందులో పత్తి రైతులు ఎంతమంది? సాగు విస్తీర్ణం ఎంత? అనే అంశాలపై అంచనాలు సిద్ధం చేస్తున్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ చేపట్టిన రైతు సమగ్ర సర్వే ఆధారంగా ప్రణాళికలు రచిస్తున్నారు. పత్తి క్రయవిక్రయాలలో అమలు చేసే నూతన విధానాలపై కసరత్తు చేస్తున్నారు.

- జనగామ, ఆంధ్రజ్యోతి


2

బొగత..'జనపాతం'

పోటెత్తిన పర్యాటకులు...

బొగత వద్ద పర్యాటకుల సందడి

2



పరుగులు పెడుతున్న ప్రగతిచక్రం



- లాభాల బాట పట్టిన ఆర్టీసీ
- సత్ఫలితాలిస్తున్న సంస్కరణలు
- నష్టాల నుంచి గట్టెక్కుతున్న జనగామ డిపో

వివరాలు : 16లో..

మన సత్తా చూపించాలి

అగ్రవర్ణాలకు గుణపాఠం చెప్పేందుకే టీ-మాస్

- బడుగులకు న్యాయం జరగాలంటే అధికారంలోకి రావాలి
- స్టీరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు డాక్టర్ సీహెచ్. రాజమౌళి

వివరాలు : 7లో..

అక్రమాలకు చెక్



జనగామ, ఆంధ్రజ్యోతి

ఇక పకడ్బందీగా పత్తి విక్రయాలు

- ధరల నియంత్రణకు చర్యలు
- పత్తి రైతులకు గుర్తింపుకార్డుల జారీకి చర్యలు
- నామ్ విధానం అమలు
- జిల్లాలో 5 లక్షల క్వింటాళ్లకు పైనే అమ్మకాలు

జనగామ జిల్లాలో వరి, మొక్కజొన్న, కంది తదితర పంటలు సాగవుతున్నప్పటికీ పత్తి పంట క్రయవిక్రయాలు పెద్దమొత్తంలో ఉంటాయి. జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్లు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఏటా 5 నుంచి 6 లక్షల క్వింటాళ్ల పత్తి అమ్మకం జరుగుతుంది. గతంలో జిన్నింగ్ మిల్లుల్లోనే నేరుగా రైతుల నుండి పత్తిని వ్యాపారులు కొనుగోలు చేసేవారు. దీంతో రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడం, ఎక్కువగా జీరోలో కొనుగోలు చేస్తుండటంతో అప్పటి జిల్లా యంత్రాంగం మార్కెట్లలోనే క్రయవిక్రయాలు చేపట్టాలని ఆదేశించినప్పటికీ యధాప్రకారంగా విక్రయాలు జరిగాయి. మార్కెట్లలో ఎలక్ట్రానిక్ కాంటాలు ఏర్పాటు చేయించారు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం ఈ ఏడాది ఎక్కువ మొత్తంలో పత్తి సాగుచేసిన నేపథ్యంలో లక్షలాది క్వింటాళ్ల పత్తి మార్కెట్లకు వచ్చే అవకాశం ఉందని బావిస్తున్నారు. కొత్త పంట వచ్చే సమయానికి పత్తి ధర పడిపోతే రైతులు ఆందోళనకు దిగే అవకాశాలు ఉన్నాయి. అయితే పత్తి ధరలను నియంత్రించి మద్దతు ధరతో కొనుగోలు చేయాలంటే రైతులు ఎవ్వరన్నది స్పష్టంగా తేలాలని, అందుకు పత్తి పంట సాగు చేసే రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తే వివరాలు తెలుస్తాయని మార్కెటింగ్ శాఖ భావిస్తుంది.

పత్తి రైతులకు గుర్తింపుకార్డులు

జిల్లాలో సమగ్ర సర్వే ప్రకారం గుర్తించిన రైతుల్లో 85 శాతం మంది రైతులు పత్తి సాగు చేసినట్లు గుర్తించారు. ఈ ఏడాది రైతుల సమగ్ర సర్వే చేయడం వల్ల వ్యవసాయ శాఖ సిబ్బంది వారి వివరాలను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడంతో పత్తిరైతులకు బార్‌కోడ్‌తో రూపొందించిన గుర్తింపుకార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. పత్తి విక్రయానికి తీసుకొచ్చే రైతు గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి కంప్యూటర్ ముందు ఉంచితే పత్తి విస్తీర్ణం ఎంత, సగటు దిగుబడి ఎంత, తాజాగా విక్రయానికి తీసుకొచ్చింది ఎంత అనే విషయాలు వెలుగు చూస్తాయి. అంతకన్న ఎక్కువ పత్తిని తీసుకొస్తే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ అంగీకరించదు. దీంతో ఆ రైతు తనకు సంబంధించిన పత్తిని మాత్రమే విక్రయించే అవకాశం ఉంటుంది. రైతుల గుర్తింపు కార్డులోనే వివరాలన్ని పొందుపరచి ఉండటంతో పాటు తీసుకువచ్చిన పత్తి మొత్తం, నిర్ణయించిన ధర కంప్యూటర్‌లో నమోదు చేయగానే ఈ వివరాలన్నీ నేరుగా మార్కెట్, సీసీఐ అధికారులకు చేరుతాయి. సదరు రైతు ఖాతాలో రెండు, మూడు రోజుల్లో డబ్బు జమవుతుంది. గతంలో విక్రయాలు చేసిన వివరాలను మార్కెట్ల నుంచి తీసుకొని సీసీఐకి పంపిస్తే అక్కడ వారు రైతుల పేరిట చెక్కులు తయారుచేసి తిరిగి మార్కెట్ అధికారులకు పంపిస్తే రైతులు తీసుకెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆన్‌లైన్ చెల్లింపు విధానంతో రైతు పత్తిని అమ్మిన తర్వాత తిరిగి మార్కెట్ కార్యాలయం చుట్టూ తిరిగే అవసరం లేకుండా డబ్బులు జమకాగానే రైతులకు వారి సెల్‌ఫోన్‌కు సమాచారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది.

జనగామ మార్కెట్‌లో పత్తి విక్రయాల వివరాలు

జనగామ వ్యవసాయ మార్కెట్‌కు పత్తి విక్రయాలు ప్రతియేటా పెరుగుతున్నాయి. ప్రత్యేకంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటుచేసిన పత్తి యార్డు కావడంతో జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా రైతులు పత్తిని విక్రయానికి తెస్తుంటారు. 2012-13 సంవత్సరంలో మార్కెట్‌కు 2,30,743 క్వింటాళ్ల పత్తి విక్రయానికి వచ్చింది. 2013-14లో 2,28,310 క్వింటాళ్లు రాగా 2014-15లో మార్కెట్ యార్డులో కొనుగోలు చేసిన పత్తి 1,31,338 క్వింటాళ్లు కాగా సీసీఐ 3,25,733 క్వింటాళ్లు కొనుగోలు చేసింది. 2015-16లో మార్కెట్ యార్డు కొనుగోళ్లు 2,54,478 క్వింటాళ్లు కాగా సీసీఐ 1,85,407 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది.

నామ్ విధానం

జిల్లాలోని మార్కెట్లలో జాతీయ మార్కెటింగ్ విధానం(నామ్) ద్వారా పంట ఉత్పత్తుల కొనుగోళ్లు జరుపాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఈ- టెండర్లు నిర్వహించేందుకు వీలుగా అవసరమయిన ఏర్పాట్లు చేశారు. గత ఏడాది జనగామ వ్యవసాయ మార్కెట్లో నామ్ పద్ధతి ప్రారంభించనప్పటికీ అనువుగా లేకపోవడంతో తిరిగి పాత పద్ధతినే కొనుగోళ్లు జరిపారు. ఈ ఏడాది ఖచ్చితంగా నామ్ పద్ధతినే కొనుగోలు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో అందుకు తగిన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ విధానంలో మార్కెట్ యార్డ్‌కు రైతు పంటను తీసుకురాగానే గేటు వద్ద ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. రైతు పేరు, ఫోన్ నెంబర్, పంట ఉత్పత్తుల వివరాలు, వాటి నాణ్యత, ఎంత మొత్తం, లాట్ నెంబర్, మద్దతు ధర, అంచనా ధరలు కూడా అందులో నమోదు చేస్తారు. దీంతో ఆన్‌లైన్ మార్కెటింగ్ చేసేందుకు లైసెన్స్ కలిగి ఉన్న వ్యాపారులు ఎవ్వరైన, ఎక్కడి నుంచైనా కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఒక్కో వ్యాపారి ఒక్కో ధరను కోడ్ చేస్తారు. నిర్ణీత సమయంలో ఏ వ్యాపారి సరుకుకు ఎక్కువ ధర వేస్తే ఆ ధర ఖరారు చేస్తు రైతుల సెల్‌ఫోన్‌కు సమాచారం అందుతుంది. రైతు ఆ ధరకు పంటను అమ్ముకునేందుకు అంగీకరిస్తే నేరుగా డబ్బులు రైతు ఖాతాలో జమ అవుతాయి. అయితే ఆన్‌లైన్‌లో సరుకులు కొనుగోలు చేసే వ్యాపారులు ఏ మేరకు లావాదేవీలు జరుపుతారో అంత మొత్తం నగదును మార్కెట్ కార్యాలయంలో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. స్థానిక అధికారుల సహాయంతో లేదా తమకు సంబంధించిన వారితో తూకం తదితర వివరాలను పూర్తి చేసుకొని వ్యాపారులు సరుకును తీసుకెళ్తారు. ఈ విధానంతో క్రయవిక్రయాలన్నీ మార్కెట్ అధికారుల పర్యవేక్షణలో జరుగుతుండటం వల్ల రైతులు మోసపోయే అవకాశం ఉండదు. పంట ఉత్పత్తుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వల్ల సరుకుకు డిమాండ్ ఉంటే రైతులకు ఎక్కువ ధర వచ్చే అవకాశం ఉంది. పైగా వ్యాపారులు సిండికేట్ అయ్యే అవకాశం కూడా ఉండదు. స్థానిక వ్యాపారులు సైతం ఇదే పద్ధతిన కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ విధానం అమలులోకి వస్తే పత్తి అమ్మకాలు పకడ్బందీగా జరగడంతో పాటు రైతులకు మద్దతు ధర లభించే అవకాశం ఉంది.

కార్డుల జారీకి ఏర్పాట్లు చేస్తున్నాం..

- సంతోష్‌కుమార్, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, జనగామ



పత్తి రైతులకు ప్రత్యేకంగా కార్డులు జారీ చేయాలని ఆదేశాలు అందాయి. పూర్తి స్థాయి సాంకేతికతతో కూడిన కార్డులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే మార్కెటింగ్ వెబ్‌సైట్‌లో రైతుల వారీగా పూర్తి వివరాలు నమోదు చేశారు. ఈనెల 30న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే సమావేశం అనంతరం పత్తి రైతులకు కార్డులు జారీ చేసే అవకాశం ఉంది.

పత్తి రైతుల కోసం పకడ్బందీ ఏర్పాట్లు

- బండ పద్మ, చైర్‌పర్సన్, జనగామ వ్యవసాయ మార్కెట్



ఈ ఏడాది పత్తి సీజన్‌లో మార్కెట్ యార్డ్‌లో పత్తి కొనుగోలు నామ్ పద్ధతిన జరుగుతాయి. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా పకడ్బందీ చర్యలు చేపటనున్నాము. ఈ ఏడాది మార్కెట్‌కు అంచనాలకు మించి పత్తి మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉంది. యార్డ్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాము. ఆధునిక కాటన్ యార్డ్‌లో రైతులకు సేవలు అందుబాటులో ఉన్నాయి.

రైతులకు మేలు జరుగుతుంది

- ఎం. కనకారెడ్డి, రైతు సంఘం నాయకుడు, జనగామ



పత్తి క్రయవిక్రయాలలో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటే పత్తి రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాల్సిందే. కొత్త పద్ధతులు రైతులకు అర్థమయ్యేలా వివరిస్తే గిట్టుబాటు ధర పొందే అవకాశం ఉంటుంది. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు అమలులోకి వస్తే చిన్న, సన్నకారు రైతులకు మేలు జరుగుతుంది. ఏళ్ల కిందటి రికార్డ్‌లను సవరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం వల్ల రైతులు ఇక నుంచి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు తప్పుతాయి.


పూజలకు నోచుకోని పురాతన గణేషుడు...!



కట్కూరులో పూజలకు నోచుకోని రాతి విఘ్నేశ్వరుడు

బచ్చన్నపేట : మండలంలోని కట్కూరు గ్రామంలో 40 ఏళ్ల క్రితం తవ్వకాల్లో బయటపడిన నల్లరాతి గణేషుని విగ్రహం పూజలకు నోచుకోవటం లేదు. 1978 సంవత్సరంలో గ్రామానికి చెందిన పిల్లమారి సక్కుబాయి అనే మహిళ కలలో కర్నాల బావి సమీపంలో గణేషుని విగ్రహం మట్టిలో కూరుకు పోయి ఉన్నట్టుగా కలవచ్చింది. దీంతో ఆ ప్రాంతంలో రెండు సార్లు తవ్వకాలు జరిపినా ఎలాంటి విగ్రహం లభించలేదు. కల మాత్రం మళ్లీ మళ్లీ వస్తుండడంతో మూడవ సారి తవ్వకాలు జరుపగా నల్లరాయితో చెక్కిన నిలువెత్తు గణేషుని విగ్రహం బయటపడగా సగం వరకే వినాయకుడిని వెలికితీశారు. కొన్ని సంవత్సరాల పాటు సక్కుబాయి పూజలు నిర్వహించేదని, ఆమె గ్రామం విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లగా విగ్రహానికి పూజలు కరువయ్యాయని చెబుతున్నారు. నాలుగు దశాబ్దాలుగా సగం వరకు బయటకు ఉండి మిగతాభాగం భూమిలో కూరుకుపోయిఉన్న వినాయకుడిని పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పటికైనా పురావస్తుశాఖాధికారులు ఈ అపురూపమైన విగ్రహాన్ని వెలికితీసి నిత్యపూజలందేలా చూడాలని గ్రామస్థులు కోరారు.

బొగత.. జనజాతర



బొగత వద్ద సందడి చేస్తున్న పర్యాటకులు

వాజేడు(జయశంకర్ జిల్లా) : మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం సందర్శనకు పర్యాటకుల తాకిడి పెరిగింది. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బొగత అందాలను ఆస్వాదించారు. జలపాతంలో స్నేహితులు, బంధువులతో కలిసి సందడి చేస్తూ కనిపించారు. వర్షాలకు జలపాతం వరద ప్రవాహంతో ఉప్పొంగి ప్రవహిస్తూ సందర్శకులకు కనువిందు చేస్తోంది. బొగతకు వెళ్లేదారిలో ఉన్న అటవీ ప్రాంతంలోని ప్రకృతి అందాలను పర్యాటకులు తమ కెమెరాల్లో బంధించుకున్నారు.



3న గణనాథుల నిమజ్జనం

నెల్లుట్ల చెరువులో ఏర్పాట్లు ● కమిటీలు నిబంధనలు పాటించాలి ● ఏసీపీ పద్మనాభరెడ్డి


నిబంధనల కరపత్రాలు విడుదల చేస్తున్న ఏసీపీ పద్మనాభరెడ్డి

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గణనాథుల నిమజ్జనం సెప్టెంబర్ 3న నిర్వహించాలని జనగామ ఏసీపీ పద్మనాభరెడ్డి సూచించారు. ఏసీపీ కార్యాలయంలో ఆదివారం సీఐ ముసికె శ్రీనివాస్, గణేష్ ఉత్సవ సమితి నాయకులతో కలిసి గణేష్ నిమజ్జనం ఉత్సవాల మండపాల నియమ నిబంధనలు తెలిపే కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. పట్టణ శివార్లలోని లింగాలఘణపురం మండలం నెల్లుట్ల చెరువులో గణేష్ నిమజ్జనాలకు లైటింగ్ క్రేన్‌లతో భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలు శాంతి యుతంగా నిమజ్జనాలు జరిగేలా పోలీసు శాఖకు సహకరించాలన్నారు. నిమజ్జనాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నిమజ్జనాలకు చిన్న పిల్లలను తీసుకెళ్లవద్దని, డీజె సౌండ్‌లు తేవద్దని అన్నారు. నెల్లుట్ల చెరువు వద్ద సెప్టెంబర్ 3వ తేదీ సాయంత్రం నుంచి 4వ తేదీ వరకు నిమజ్జనాలు భారీ బందోబస్తు మధ్య జరుగుతాయన్నారు. సమావేశంలో ఉత్సవాల సమితి అధ్యక్షుడు కొత్తూరి వాసు, మంచాల రవీందర్, లోకుంట్ల ప్రవీణ్, వీరేందర్, రామకృష్ణా, యెర్రం శ్రీధర్, రంగ నర్సింగరావు, ఎస్ఐ పరమేశ్వర్ పాల్గొన్నారు.

అనుమానితులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి..

తరిగొప్పుల: గణేష్ మండపాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఏసీపీ పద్మనాభరెడ్డి సూచించారు. ఆదివారం మండలకేంద్రంలోని గణేష్ మండపాలను సీఐ కరీముల్లాఖాన్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి యుతంగా నిమజ్జనం ముగించాలన్నారు. మండపాలలో కిరోసిన్, గ్యాస్‌లాంటివి నిల్వ ఉంచరాదని, రాత్రి సమయంలో మండపాలవద్ద ఒక్కరు లేక ఇద్దరు తప్పని సరిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మృతదేహం గుర్తింపు


శ్రీకాంత్ (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్: మండల కేంద్రం పాత పెట్రోల్ పంపు వెనుక కిన్నెర ఏనెపై శనివారం లభ్యమైన గుర్తు తెలియని శవం రఘునాథపల్లి మండలం మేకలగట్టు శివారు గిద్దెబండ తండాకు చెందిన భానోతు శ్రీకాంత్ అలియాస్ గున్ను (18)గా గుర్తించారు. సీఐ రావుల నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం... మేకలగట్టు శివారు గిద్దెబండతండాకు చెందిన భానోతు మంగమ్మ-రాములు చిన్న కుమారుడు శ్రీకాంత్ తొర్రూరులో ఓ ఎలక్ట్రికల్ షాపులో గుమస్తాగా పనిచేస్తు న్నాడు. మతి స్థితిమితం సక్రమంగా లేని శ్రీకాంత్ కనబడకుండా పోవడంతో కుటుంబ సభ్యులు గత నెల 15న తొర్రూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రం లో లభ్యమైన మృతదేహం జేబులో లభించిన సెల్ ద్వారా పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. శవపంచనామ తర్వాత ఆదివారం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య


నాగరాజు (ఫైల్)

జనగామటౌన్: జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి బైరు నాగరాజు(25) ఆదివారం సాయంత్రం ఆత్మహత్య చేసుకున్నాడు. తమ సమీప బంధువులు చని పోవడంతో నాగరాజు తల్లి దండ్రులు బైరు ప్రభాకర్-లలిత దంపతులు అంత్యక్రియలకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేక పోవడంతో ఉరి వేసుకున్నాడు. అయితే ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియరావడంలేదు. ఎస్సై పరమేశ్వర్ కేసు దర్యాప్తు చేపట్టారు.



ఒలింపియాడ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ కల్చరల్: ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఒలింపియాడ్ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మ అమరేష్ ఒక ప్రకటనలో కోరారు. మూడు నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని, ఓఎంఆర్ షీట్‌లో పరీక్ష నిర్వహించి టీఎస్‌పీఎస్సీ తరహాలో డూప్లికేట్ ఓఎంఆర్ షీట్ ఇంటికి ఇస్తామని తెలిపారు. ఒలింపియాడ్ పరీక్షకు ముందు లెవెల్-2 పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 3 లోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 99514 33852, 99481 09869 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

'నాణ్యతలేని పనులు చేసి రూ.కోట్లు దండుకున్నారు'


పోచన్నపేట వాగులో చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

బచ్చన్నపేట: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాణ్యతలేని పనులు చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆరోపించారు. ఆదివారం సాయంత్రం గోదావరి జలాలు తరలి వెళ్తున్న కాలువలు పరిశీలిస్తూ పోచన్నపేట వాగులోని పాత మత్తడి వద్దకు చేరుకున్నారు. దానికి సమీపంలో శిథిలమైన చెక్‌డ్యాంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాసిరకంగా పనులు చేయటం మూలంగా పదికాలాల పాటు చెక్కు చెదరకుండా ఉండాల్సిన చెక్‌డ్యాంలు కొద్ది సంవత్సరాల్లోనే శిథిలమయ్యాయన్నారు. కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకునేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. పోచన్నపేట వాగులో చెక్‌డ్యాంల నిర్మాణానికి కృషి చేస్తానని, దగ్గరుండి నాణ్యతతో వాటి నిర్మాణాలను జరిపిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు కంసాని మహేందర్‌రెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.



'హామీలను అమలు చేయని ప్రభుత్వం'

బచ్చన్నపేట: ఎన్నికల సమయంలో అనేక హామీలు గుప్పించిన కేసీఆర్, తర్వాత వాటి అమలు మరిచి తెలంగాణ ప్రజలను మాటలతో మభ్యపెడుతున్నాడని తెలంగాణ మేధావుల పోరం యాదాద్రి భువనగిరి జిల్లా కోకన్వీనర్ డి. శంకర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రైమరీ పాఠశాలలో జరిగిన డీవైఎఫ్ఐ 5వ మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రకటనలు చేసిన సీఎం మాట తప్పాడన్నారు. వెంటనే యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలకృష్ణ, వెంకటేశ్, నాగరాజు, రంజిత్, దినేష్, సంపత్, అజీమ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ..

110 మందికి పాస్ పుస్తకాలు పంపిణీ చేశాం



శరత్‌బాబు, వీఆర్వో, గోవర్ధనగిరి

ప్ర: సాదాబైనామా దరఖాస్తులు ఎన్ని వచ్చాయి?

జ: 194 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తుల్లో 54 దరఖాస్తులను తిరస్కరించి, మిగతావి పరిశీలించాం.

ప్ర: ఎంతమంది రైతులకు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు?

జ: 110 మంది రైతులకు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశాం. దరఖాస్తులు అప్‌లోడ్ అయినవారికి వారం రోజుల్లో పాస్‌పుస్తకాలు అందిస్తాం.

ప్ర: రేషన్ షాపుల్లో ఈ-పాస్ విధానం ఎప్పటి నుంచి అమలవుతుంది?

జ: గ్రామంలోని రెండు రేషన్‌షాపుల్లో సెప్టెంబర్ నుంచి ప్రారంభమవుతుంది.

ప్ర: హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు? ఎన్ని సీడ్‌బాల్స్ వేశారు?

జ: 5వేల మొక్కలు నాటాం. గోవర్ధనగిరి వేణుగోపాలస్వామి గుట్టపై సుమారు 3 లక్షల సీడ్‌బాల్స్ వేశాం.

- రఘునాథపల్లి

గణేశ్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

- భక్తులకు సూచించిన పోలీసులు, నాయకులు
- వైభవంగా జరుగుతున్న వినాయక పూజలు
- పలు చోట్ల అన్నదానం చేసిన మండప నిర్వాహకులు



కొడకండ్లలో పూజలో పాల్గొన్న ఏసీపీ దుర్గయ్య



శ్రీనగర్‌కాలనీలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కొడకండ్ల: గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ దుర్గయ్య యాదవ్ గణేశ్ మంటపాల నిర్వాహకులకు సూచించారు. మండలకేంద్రం లోని మొదటివార్డులో హనుమాన్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేశ్ మండపం వద్ద ఆయన పూజలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు, పీస్ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలన్నారు. ఆయనవెంట ఎస్సై వై.సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3న నిమజ్జనం

జనగామ కల్చరల్: జిల్లావ్యాప్తంగా సెప్టెంబర్ 3న గణేష్ నిమజ్జనం చేపట్టాలని గణేష్ ఉత్సవసమితి అధ్యక్షుడు కొత్తూరి వాసు, ప్రధానకార్యదర్శి గుణిగంటి రామకృష్ణ తెలిపారు. ఆదివారం జిల్లాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులు అందరూ ఒకే రోజు గణేష్ నిమజ్జనం చేయాలని, ఎవరి మనోభావాలను గాయపరచకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిమజ్జనం చేయాలన్నారు. 30న జనగామలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ మండపాల ప్రతినిధుల సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి విచ్చేసిన గణేష్ మండప నిర్వాహకులు ఉత్సవ సమితి సభ్యత్వం తీసుకొని ఉచితంగా పంపిణీ చేసే కండువాలు, టోపీలు, జెండాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శుడు మంచాల రవీందర్, ఉపాధ్యక్షులు రంగా నర్సింగరావు, నరేందర్, కేదారీశ్వర్, భజరంగ్‌దళ్ కన్వీనర్ అర్జున్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్‌ఎన్ రెడ్డి, లొక్కుంట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రం లోని పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 19వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఉల్లెంగుల నవ్యశ్రీ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ ముస్కె శ్రీనివాస్, భజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడు ఉల్లెంగుల నర్సింగ్, ముకుందరెడ్డి పాల్గొన్నారు. శ్రీనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఏకదంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాంరెడ్డి, శ్రావణ్, కాసుల శ్రీనివాస్, భిక్షపతి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద గల గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, వంగాల మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుగల్లులో..

జఫర్‌గడ్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో వినాయకుడి దగ్గర మహాఅన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వినాయక భక్త మండలి సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు రచన మండల సమాఖ్య సమావేశం

బచ్చన్నపేట: రచన మండల సమాఖ్య (ఐకేపీ) సమావేశం సోమవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి, ఉపాధి హామీ భవనంలో నిర్వహించటం జరుగుతుందని ఏపీఎం నరేందర్ తెలిపారు. 9వ రచన మండల సమాఖ్య సమావేశం సందర్భంగా మండల కమిటీకి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. వివిధ గ్రామాలకు చెందిన వీవో బాధ్యులు హాజరవుతారని తెలిపారు.

ఉద్యోగమే గుర్తింపునిస్తుంది: డీఎస్సీడీవో

స్టేషన్‌ఘన్‌పూర్: విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేసే ప్రతీఉద్యోగికి జీవితకాలం గుర్తింపు వస్తుందని డీఎస్సీడీవో గట్టుమల్లు అన్నారు. మండలకేంద్రంలోని ఎస్సీ(బి) హాస్టల్‌లో ఆదివారం జరిగిన హెడ బ్ల్యూవో కె.శ్రీనివాస్‌రెడ్డి పదవీవిరమణ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గట్టుమల్లు మాట్లాడుతూ వార్డెన్‌గా హాస్టల్ విద్యార్థులకు అందించిన సేవలు, తోటి ఉద్యోగులతో మసులుకున్న విధానాలు జీవితకాలం గుర్తుంటాయన్నారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి-లక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డెన్లు సత్యనారాయణ,



శ్రీదేవి, పెద్రెక్, నిర్మలాదేవి, సుధాకర్, కొంరయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష

జనగామ కల్చరల్: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్లలో దళితులపై జరిగిన దాడులను నిరసిస్తూ జనగామలో ఒక్కరోజు దీక్ష చేపడుతున్నట్లు బీజీపీ దళితమోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి కుంటి రాంచందర్ తెలిపారు. ఆదివారం జనగామలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులపై దాడులకు నిరసనగా పార్టీ పిలుపుమేరకు 28న జనగామచౌరస్తాలో ఒక్కరోజు దీక్ష నిర్వహిస్తున్నామన్నారు. దీక్షలో దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు కొలిపాక సుధాకర్ పాల్గొంటారని, దళితమోర్చా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

'సెప్టెంబర్ 1న ధర్నాను విజయవంతం చేయాలి'

జనగామ కల్చరల్: సీపీఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాకేంద్రంలో జరిగిన టీపీటీఎఫ్ మండల సబ్ కమిటీ సమావేశానికి మండలాధ్యక్షుడు ఎ.రాజారెడ్డి అధ్యక్షత వహించగా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యార్థి ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో అధికారం చేపట్టిన ఉద్యమనాయకుడు ఒక వైపు ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే మరోవైపు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే అవకాశం ఉన్నప్పటికీ దానిని కాదని సీపీఎస్ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ముందు జరిగే దర్నాను జయప్రదం చేయాలని కోరారు.

జఫర్‌గడ్‌లో..

జఫర్‌గడ్: ఉద్యోగులకు పదవీ విరమనాంతరం భయభ్రాంతులకు గురిచేస్తున్న సీపీఎస్‌ను రద్దు చేసే వరకు సమన్వయంతో 19 సంఘాల ఉపాధాయులు ఉద్యమించాలని టీడీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎమ్డీ.అబ్దుల్‌సలాం పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ 19 ఉపాధ్యాయ సంఘాలతో ఏర్పడిన జాక్టో ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్‌పద్ధతినే అమలుచేయాలన్నారు. నేడు ఉపాధ్యాయలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలతో పాటు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. సీపీఎస్‌తో ఉద్యోగులకు భద్రత లేదన్నారు. సెప్టెంబర్ 1న మాస్ లీవ్ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. సమావేశంలో సంఘం మండలాధ్యక్షుడు సురేష్, మనోజ్‌కుమార్, మల్లారెడ్డి, సురేశ్‌రెడ్డి సాల్మన్‌రాజ్ తదితరులున్నారు.

ప్రత్యేక తరగతులను బహిష్కరించిన టీజీవీపీ

జనగామ కల్చరల్: జిల్లాకేంద్రంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న కళాశాల తరగతులను ఆదివారం టీజీవీపీ బహిష్కరించింది. ఈ సందర్భంగా టీజీవీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గన్నుకార్తీక్ మాట్లాడుతూ జనగామలోని ఏబీవీ జూనియర్ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం తరగతులు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీ నిర్వహించి జరుగుతున్న ప్రత్యేక తరగతులను బహిష్కరించినట్లు తెలిపారు. జనగామలో ప్రైవేట్ కళాశాలలు ర్యాంకుల పేరుతో మంచి మార్కులతో పాసైన విద్యార్థులకు ప్రత్యే కతరగతులు నిర్వహిస్తూ వారిని మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వినయ్, క్రాంతి, పవన్, శేఖర్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9న పెరిక కుల సంఘం ఎన్నికలు

జనగామ కల్చరల్: జిల్లా పెరిక కుల సంఘం ఎన్నికలు సెప్టెంబర్ 9న నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పెరిక సంఘం ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సంగని మల్లీశ్వర్ తెలిపారు. ఆదివారం జనగామలోని ఏబీవీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన జిల్లా పెరిక సంఘం సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడకుంటి మల్లయ్య అధ్యక్షత వహించగా మల్లీశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెరిక కులస్థులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీసీలలో వెనుకబడి ఉన్న పెరికలను ఆదుకొని బంగారుతెలంగాణలో భాగస్వాములను చేయాలన్నారు. సమావేశంలో చింతం లక్ష్మీనారాయణ, అప్పని సతీష్, శ్రీధర్ల ఈశ్వర్‌కుమార్, బండారు వెంకటయ్య, గుండా నాగరాజు, దాచేపల్లి నర్సింగరావు, ముత్తినేని రాములు, ముత్తినేని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

'2019 అధికారమే లక్ష్యంగా పార్టీని అభివృద్ధి పర్చాలి'

జనగామ టౌన్: రాష్ట్రంలో ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా బీజేపీ వైపు చూస్తున్నారని 2019లో రాష్ట్రంలో పార్టీ అధికారం లక్ష్యంగా క్యాడర్ పార్టీని బలోపేతం చేయాలని పార్టీ ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెంకటరమణ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని కెమిస్ట్రీ భవన్ కాన్ఫరెన్స్ హాల్ ఆదివారం జరిగిన బీజేపీ, బీజెవైఎం సోషల్ మీడియా వర్క్‌షాప్‌లో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కోనేటి స్వామి అధ్యక్షత వహించగా వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమపాలన, పథకాలపై కార్యకర్తలు సోషల్‌మీడియాతో పాటు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కేవీఎల్‌ఎన్‌రెడ్డి మాట్లాడారు. సోషల్ మీడియా ప్రాముఖ్యం, ప్రచారంపై కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ప్రవీణ్, నర్సింహ్మారెడ్డి తదితరులున్నారు.

‘అందరికీ వంట చేసే అవకాశం ఇవ్వాలి’

స్టేషన్‌ఘన్‌పూర్: మోడల్ స్కూల్, కళాశాలలో మధ్యాహ్నం వంట చేసేందుకు గ్రామంలోని అన్ని మహిళా సంఘాలకు అవకాశం ఇవ్వాలని నమిలిగొండకు చెందిన 65 గ్రూపులకు చెందిన మహిళలు డిమాండ్ చేశారు. మండలంలోని నమిలిగొండ మోడల్ స్కూల్‌లో మధ్యాహ్నవంటపై ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీవాణి, జ్యోతి, ప్రభ, శంకరాభరణం, అన్నపూర్ణ తదితర సంఘాల సభ్యులు మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకొక్కసారి వంట చేసే సంఘం మారాలన్నారు. కొన్ని సంఘాల సభ్యులు మాత్రమే వంట చేయడంతో ఇతర సంఘాలకు అన్యాయం జరుగుతోందన్నారు. పాఠశాల యాజమాన్యం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించాలని వారు కోరారు.

ఇంటర్వ్యూ..

రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలి



పి. అఖిల, ఏఈవో, కొడకండ్ల

ప్ర: మండలంలో మీ క్లస్టర్‌లో ఏ యే గ్రామాలున్నాయి?

జ: నా పరిధిలోని క్లస్టర్‌లో రామవరం, లక్ష్మక్కపల్లి, మొండ్రాయి గ్రామాలున్నాయి.

ప్ర: మీ క్లస్టర్‌లోని గ్రామాల్లో ఎన్ని భూముల రికార్డులు ఆన్‌లైన్ చేశారు?

జ: అన్ని రికార్డులు, 1బి సరిగ్గా ఉన్న సర్వేనెంబర్లు 1153 ఉండగా మొత్తం సర్వే నెంబర్ల రికార్డులు అప్‌లోడ్ పూర్తయింది.

ప్ర: క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు ఏవి?

జ: ఇంకా కొన్ని భూములు మరణించిన వారిపైనే రికార్డులున్నాయి. వారసులు రిజిస్ట్రేషన్‌పై ఆసక్తి చూపడంలేదు. సాదాబైనామాలు ఇంకా పూర్తవలేదు.

ప్ర: రైతులకు మీరిచ్చేసలహాలేవి?

జ: రాబోయే పంట సీజన్ కోసం భూసారపరీక్షలు చేయటం మొదలు పెట్టాం. దీంతో భూమికి మనం ఏం అందించాలన్న విషయం తెలుస్తుంది. విత్తనశుద్ధి వల్ల రోగ నిరోధక శక్తి పెరగడమేకాక మంచి దిగుబడి వస్తుంది. డిమాండు ఉండే సమయానికి పంట చేతికి వచ్చేలా సరైన ప్రణాళి పాటిస్తే రైతుకు లాభం.

- కొడకండ్ల

అసంపూర్తి నిర్మాణంతో భక్తుల అవస్థలు

- కాలక్షేప మండపం నిర్మాణాన్ని అర్ధాంతరంగా వదిలేసిన కాంట్రాక్టర్
- ఇబ్బందులు పడుతున్న భక్తులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



చిలుపూర్ గుట్టలో అసంపూర్తిగా ఉన్న భక్తుల కాలక్షేప మండపం

చిలుపూర్: రెండో తిరుపతిగా పేరుగాంచిన చిలుపూర్‌గుట్ట శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి దేవాలయానికి పోటెత్తుతున్న భక్తుల తాకిడిని గుర్తించి సౌకర్యాలను కల్పించాలని భావించి పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసినా అవి అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చిలుపూర్‌గుట్ట పేరు తెలియని భక్తులు లేరంటే నమ్మశక్యం కాదు. పెరుగుతున్న భక్తులసంఖ్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కాలక్షేపమండపం నిర్మించడానికి రూ 36లక్షలను మంజూరు చేసింది. ఓపెన్ టెండర్ ద్వారా పనులు దక్కించుకున్న హన్మకొండకు చెందిన ఓ కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేపట్టకపోగా మరో సబ్‌కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించి చేతులు దులుపుకున్నాడు. మూడేళ్ళ క్రితం పనులు ప్రారంభించిన సబ్‌కాంట్రాక్టర్ ఓపెన్ స్లాబ్ వరకు పని చేసి అర్ధాంతరంగా నిలిపివేశారు. తద్వారా రూ.20లక్షల బిల్లును సైతం చేజిక్కించుకున్నారు. అసంపూర్తి పనుల కారణంగా ప్రతీ సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులతో పాటు అధికారులు కూడా మండపపనుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంఘటనలూ ఉన్నాయి.

ఈ విషయమై పలుమార్లు దేవాలయ ఈవో, చైర్మన్లను వివరణ కోరగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై నోటీసులు జారీ చేశామని చెబుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఇప్పటికైనా దేవాలయ అధికారులు స్పందించి కాలక్షేపమండప నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేలా పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

త్వరలో నిర్మాణ పనులు చేపడతా:

- తోట రాజయ్య, సబ్‌కాంట్రాక్టర్

అనివార్య కారణాల వల్ల దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కాలక్షేప మండప నిర్మాణ పనుల్లో జాప్యం జరిగిన మాట వాస్తవమే. అయితే త్వరలోనే పనులు ప్రారంభించి, పూర్తి చేస్తా.

కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశాం:

- జయశంకర్, ఈవో చిలుపూర్ గుట్ట

కాలక్షేపమండపాన్ని అసంపూర్తి నిర్మాణంలో వదిలేసిన కాంట్రాక్టర్‌కు ఇదివరకే సంజాయిషీ నోటీసులు జారీ చేశాం. పనులు త్వరగా ప్రారంభించకపోతే బ్లాక్‌లిస్టులో పెట్టేలా దేవాదాయశాఖకు నివేదిస్తా.

ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతాం:

- మూల నాగరాజు, దేవాలయ చైర్మన్

మూడేళ్ళ క్రితం ప్రారంభించి అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన కాలక్షేప మండప నిర్మాణం విషయంలో ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నాం. ఆ భవనాన్ని పూర్తి చేసేలా చర్యలు చేపడతాం.

‘హక్కుల కోసం ఉద్యమించాలి’

జఫర్‌గడ్: గొల్ల కురుమల విద్యార్థులు వారి హక్కుల కోసం ఉద్యమించాలని యాదవసంఘం నాయకుడు టి.వెంకటేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ గొల్ల కురమల విద్యార్థులకు సెమినోమాడిక్ ట్రైబ్ రిజర్వేషన్‌పై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లోని ఓయూలో నిర్వహించే గొల్ల కురుమ విద్యార్థుల పోరుబాటను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో జఫర్‌గడ్ 2 ఎంపీటీసీ మంచాల భారతమ్మ ఎల్లయ్య, సంఘం మండలాధ్యక్షుడు నూకల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కె.భిక్షపతి, పరశురాం, సాంబరాజు తదితరులున్నారు.

‘గణపతి మండపాలకు నిరంతరం విద్యుత్ ఇవ్వాలి’

జఫర్‌గడ్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతి శిబిరాలకు నిరంతర విద్యుత్ ఇవ్వాలని గణపతి భక్త మండలి జిల్లా నాయకుడు అన్నం బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా 9 రోజులపాటు భక్తి శ్రద్ధలతో జరుపుకునే గణపతి ఉత్సవాలకు నిరంతరం విద్యుత్ ఇవ్వాలని స్వయంగా సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. గణపతి భక్త మండలి సభ్యులను విద్యుత్ విషయంలో ఎక్కడైనా అధికారులు ఇబ్బందులకు గురి చేయరాదన్నారు.

రజక సంఘం కమిటీ ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం రజకసంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగింది. గౌరవాధ్యక్షుడిగా కొలిపాక బాలచంద్రశేఖర్, అధ్యక్షుడిగా ములుకుంట్ల రవి, ఉపాధ్యక్షుడిగా ఉల్లెంగల మల్లయ్య, ప్రధానకార్యదర్శిగా పోలాసు కొంరయ్య, సహాయకార్యదర్శిగా కొలిపాక యాకయ్య, కోశాధికారిగా రఘురాములు, సలహాదారుడిగా పోలాసు సుధాకర్, సభ్యులుగా నరేష్, వెంకటయ్య, వేణు, సాంబయ్య, కిష్టయ్య, రాములు ఎన్నికయ్యారు.

గిరకతాటి మొక్కల పంపిణీ

కొడకండ్ల: మండలంలోని రామవరం గ్రామంలో గీతాకార్మికులకు గిరక తాటి మొక్కల పంపిణీ చేసినట్లు సర్పంచ్ సిందె నిర్మల తెలిపారు. గ్రామంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు సొంత ఖర్చుతో తెప్పించిన 200 గిరకతాటి మొక్కలను గీతకార్మికులకు అందజేశామన్నారు. కార్యక్రమంలో బొమ్మగాని విక్రంగౌడ్, సిందె రామోజీ, గౌడసొసైటీ సభ్యులు పరుశురాములు, యాకేందర్, చంద్రకాంత్, కొంరయ్య, యాదగిరి, వెంకన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

జనగామ కల్చరల్: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2017-18 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కోఆర్డినేటర్ ఎమ్డీ.అమ్జద్ అలీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు 96520 94520, 98665 30023 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని, ప్రవేశాలు పొం దాలని ఆయన సూచించారు.

‘టీఆర్వీకేఎస్ గెలుపునకు కృషి చేయాలి’

జఫర్‌గడ్: సెప్టెంబర్ 8న జరిగే రాష్ట్ర విద్యుత్ సంస్థ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంస్థ గెలుపునకు విద్యుత్ కార్మికులు కలిసి రావాలని జనగామ డివిజన్ అధ్యక్షుడు ఎ.మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. విద్యుత్తు ఎన్నికలను పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం మండలకేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో టీఆర్‌వీకేఎస్ ఎన్నికల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పి.యాదగిరి, కార్యదర్శి పి.వేణుగోపాల్‌రావు, కంపెనీ సహాయకార్యదర్శి ఎం.సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.నాగరాజు, రాజలింగం, ఎ.వెంకటయ్య, కొమురయ్య, నర్సింహ్మాచారి, నవీన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేందర్, ఎన్.ప్రసాద్‌రావు, రవి, శ్రీనివాస్, నరేందర్, లక్ష్మణ్, ప్రభాకర్, పరశురామ్, సంతోష్, సోమన్న, సతీష్, సోమనాథం, భాస్కర్, కృష్ణ పాల్గొన్నారు.



పాలకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న టీఆర్‌వీకేఎస్ నాయకులు

పాలకుర్తిలో..

పాలకుర్తి: విద్యుత్‌ఉద్యోగుల ఎన్నికల్లో భాగంగా మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుంచి సబ్‌స్టేషన్ వరకు మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జనగామ డివిజన్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి నేతృత్వంలో ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రచారంలో వేణుగోపాల్‌రావు, సురేందర్‌రెడ్డి, రాజలింగం, వెంకటయ్య, కొంరయ్య, నాగరాజు, నర్సింహచారి, నవీన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీశైలం, రవి, లక్ష్మణ్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

చిలుపూర్: మండలంలోని పల్లగుట్ట అంబేద్కర్ యువజనసంఘం గ్రామకమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దార మహేందర్, ఉపాధ్యక్షుడిగా జీడి వినయ్, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా పెద్దులు, జీడి స్వామి, సంపత్, దార కుమార్, ఎర్ర రాజు, యేసు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షుడు మహేందర్ మాట్లాడారు.



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

‘టీమాస్’ కన్వీనర్‌గా బాలమ్మ



రఘునాథపల్లి రూరల్: మండల టీ మాస్ కన్వీనర్‌గా రఘునాథపల్లికి చెందిన ఎడ్ల బాలమ్మ ఎంపికైనట్లు టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఉడుత రవియాదవ్ తెలిపారు. ఆమె గతంలో రఘునాథపల్లి ఎంటీటీసీగా పనిచేశారు. దివ్యాంగుల సమస్యల సాధన కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్న ఆమెను టీమాస్ మండల కన్వీనర్‌గా ఎంపిక చేయాలని జిల్లా కమిటీ నిర్ణయించిందన్నారు. ఆమెతో పాటుగా కమిటీలో మరో 23 మంది సభ్యులు ఉంటారన్నారు.

మృతుడి కుటుంబానికి ‘రాజారపు’ పరామర్శ

చిలుపూర్: మృతిచెందిన గ్రామపంచాయతీ వాటర్‌మెన్ కర్రెల్లి కొమురయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని టీఆర్‌ఎస్ నాయకుడు రాజారపు ప్రతాప్ అన్నారు. ఆదివారం మండలంలోని మల్కాపూర్‌లో మూడురోజుల క్రితం మృతిచెందిన కొమురయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెళ్ళి కృష్ణారెడ్డి, బబ్బుల వంశీ, పోలేపల్లి రాంరెడ్డి, ఉపసర్పంచ్ కొంగరి రవి, లక్ష్మారెడ్డి, చిలుపూర్ సర్పంచ్ రాజయ్య, కుసుమ రవి, వెన్నం మాధవరెడ్డి, వెంకటాచలం, లోకనాథం, లింగయ్య, రాజయ్య, వీరస్వామి, పరమేశ్ తదితరులున్నారు.

ఘన్‌పూర్ సర్పంచ్‌కు ఘన సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఘన్‌పూర్ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్‌ను ఆదివారం పలువురు ఘనంగా సన్మానించారు. రాజరాజేశ్వరీ పరపతి సంఘ బాధ్యులు గన్ను నర్సింహులు, రమేశ్, గట్టు రాజయ్య, చేరాలు, ఎమ్డీ ఖాజా, గట్టు రమేశ్, కోటి, మునిగెల అంజయ్య, ప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ జాగృతి బాధ్యులు జి.వెంకన్న, టి.ప్రవీణ్, జె.రాజు, ఫాతికుమార్, సిహెచ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల మండల కమిటీ ఎన్నిక

నర్మెట: విశ్వబ్రాహ్మణుల మండల కమిటీని జిల్లా కన్వీనర్ రామేశ్వరాచారి, కోకన్వీనర్ పోలోజు అంజయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆదివారం మండలకేంద్రంలో మండల విశ్వబ్రాహ్మణుల మండల విస్తృతస్థాయి సమావేశాన్ని మండలకేంద్రంలో నిర్వహించారు. మండలఅధ్యక్షుడిగా వలబోజు శ్రీనివాసచారి, గౌరవ అధ్యక్షుడిగా అంకోజు బ్రహ్మచారి, ఉపాధ్యక్షులుగా కోటోజు సోమయ్య, టెకటపల్లి రాములు, ప్రధానకార్యదర్శిగా పోలోజుఅంజయ్య, సహయ కార్యదర్శులుగా నామోజు రాంబ్రహ్మచారి,ఉప్పోజు గోపాల్‌చారి, ప్రచార కార్యదర్శిగా పిన్నోజు ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా పిన్నోజు నవీన్‌లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా జిల్లా కన్వీనర్ రామేశ్వరాచారి మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాసచారి, సోమబ్రహ్మచారి, గిరిబాబు, నాగరాజు, సాంబయ్యచారి, రాజేంద్రప్రసాద్ విశ్వనాథం ఆంజనేయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అవార్డుకు రమేశ్ ఎంపిక



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని మీదికొండ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మర్రిపెల్లి రమేశ్‌ను తెలంగాణ గురుదేవోభవ రాష్ట్ర అవార్డుకు ఎంపిక చేసినట్లు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కృష్ణమూర్తి తెలిపారు. సంస్థ 17వ వార్షికోత్సవం సందర్భంగా ఈ అవార్డు కోసం మర్రిపల్లి రమేష్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డును అందించనున్నట్లు తెలిపారు.

వినాయకుడికి ఏసీపీ దుర్గయ్య పూజలు

దేవరుప్పుల: మండలకేంద్రంలోని బస్‌స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఆదివారం రాత్రి వర్ధన్నపేట ఏసీపీ దుర్గయ్య యాదవ్ పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు పానుగంటి వీరేంద్ర ప్రసాద్ ప్రత్యేకపూజలు జరిపి విఘ్నేశ్వరుడి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా నల్ల మల్లయ్య



లింగాలఘణపురం: మండల ఆటోడ్రైవర్స్ యూనియన్ మండలఅధ్యక్షుడిగా నెల్లుట్లకు చెందిన నల్ల మల్లయ్య ఎన్నికయ్యారు. మండలకేంద్రంలో శనివారం జరిగిన జిల్లా ఆటోడ్రైవర్స్ యూనియన్ మండలస్థాయి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నల్ల మల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఏదునూరి యాదగిరి, కొల్లూరు మల్లయ్య, ఆకుల కృష్ణ, ప్రధానకార్యదర్శిగా తుంగ నర్సింగరావు, కార్యదర్శులుగా సంగి ఎల్లయ్య, మందపురం బాలరాజు, రేగు శ్రీశైలం, కోశాధికారిగా ఎం.వెంకన్న, ఆర్గనైజర్‌గా కుమ్మరికుంట్ల మల్లేశ్ ఎన్నికయ్యారు.

స్లాటర్ హౌస్‌ను సందర్శించిన కౌన్సిలర్లు

జనగామ, ఆంధ్రజ్యోతి: జిల్లాకేంద్రంలోని స్లాటర్‌హౌస్‌లో మాంసం వ్యాపారులు వ్యాధుల బారినపడిన మేకలతో పాటు, చనిపోయిన మేకలను కోసి మాంసం విక్రయాలు జరుపుతున్నారని మునిసిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆదివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. తన వార్డు పరిధిలో ఉన్న స్లాటర్‌హౌజ్‌లో చనిపోయిన మేకలు కోస్తున్నారనే సమాచారంతో అక్కడికి చేరుకున్న శ్రీనివాస్ వారిపై అగ్రహం వ్యక్తం చేశారు. వెటర్నరీ అధికారులు పరిశీలించకుండానే మేకలు కోసి మాంసం విక్రయించడంతో ప్రజలు రోగల బారిన పడే ఆవకాశం ఉందన్నారు. మునిసిపల్ వైస్‌చైర్మన్ నాగారపు వెంకట్, కౌన్సిలర్లు వేణుగోపాల్‌రావు, ఉపేందర్, సుగుణ అక్కడికి చేరుకొని వెటర్నరీ డాకర్ అనుమతి లేకుండా మేకలు కోసి అమ్మడం పట్ల అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ శ్రీదేవసేనకు ఫిర్యాదు చేశారు.

'కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి'

దేవరుప్పుల: తెలంగాణఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేజీబీవీ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 28న (నేడు) కలెక్టరేట్ ఎదుట తలపెట్టే ధర్నాను విజయవంతం చేయాలని శాఖ ఉపాధ్యక్షుడు ఎం. రాము, జిల్లా కార్యదర్శి కందుల శ్రీనివాస్ కోరారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన బోనగిరి చంద్రయ్య మృతి చెందడంతో ఆదివారం మాజీఎమ్మెల్యే డాక్టర్ ఎన్. సుధాకర్‌రావు ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వీరమనేని యాకాంతరావు, నోముల సతీష్, గుగులోతు దేవోజీ తదితరులున్నారు.

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

జనగామ కల్చరల్: జిల్లాకేంద్రంలో స్కైఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం పట్టణంలో ఫౌండేషన్ ప్రతినిధులు తిరుగుతూ అనాథలు, మతిస్థిమితం లేనివారికి ఆహారపొట్లాలు అందజేశారు. కార్యక్రమంలో క్రాంతి, నిరంజన్, హరీష్, సందీప్, శ్రీకాంత్, అనూష, శేఖర్, అఫ్జల్, శివ, రవళి, శ్రావణి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

'ఎంబీసీ జిల్లా సదస్సును జయప్రదం చేయాలి'

జనగామ రూరల్: అత్యంత వెనుకబడిన వర్గాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సాంబరాజు యాదగిరి ఆదివారం తెలిపారు. ఆగస్టు 31న జనగలోని జూబ్లీగార్డెన్‌లో జరుగుతున్న ఎంబిసి జిల్లాసదస్సుకు ప్రజలు అధికసంఖ్యలో హాజరై సదస్సును సయప్రదం చేయాలని కోరారు. కనీసం ఎంబీసీలకు సమాజంలో తగిన గుర్తింపు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కివస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'గణేష్ ఉత్సవాల సాక్షిగా జిల్లా అభివృద్ధి చెందాలి'



మాజీ మంత్రి వినోద్‌కు స్వాగతం పలుకుతున్న ఆలయ కమిటీ సభ్యులు

జనగామ టౌన్: గణేష్ ఉత్సవాల సాక్షిగా జిల్లా అభివృద్ధి సాధించాలని మాజీ మంత్రి వినోద్ ఆకాంక్షించారు. జనగామ తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని దేవిశరన్నవరాత్రి ఉత్సవాల మండలి, గణేష్ మండపాలలో ఆదివారం ఆయన కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. దశాబ్ద కాలంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వంగాల కళ్యాణి, నాయకులు వంగాల మల్లారెడ్డి, మాడిశెట్టి హరిసేట్, మాశెట్టి వెంకటేశ్వర్లు, మదారపు రాజు, ప్రమోద్‌కుమార్, మనోజ్‌కుమార్, నర్సింగరావు, శర్విరాల ఉపేందర్ పాల్గొన్నారు.

ఆలయంలో చెట్టును నరికించిన ఈవోను సస్పెండ్ చేయాలి

● కొడవటూరు సర్పంచ్, గ్రామస్థుల డిమాండ్

బచ్చన్నపేట: సిద్ధేశ్వరాలయానికి ఎదురుగా ఉన్న వందేళ్ల పూల చెట్టును నరికి వేయటానికి బాధ్యుడైన ఈవో రత్నాకర్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని కొడవటూరు సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దండుగుల లక్ష్మయ్య, గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఆలయానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తున్నప్పటికీ భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలేదని, సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని తాము కోర్టుకు వెళ్లినా, పట్టించుకోవడంలేదని, దీంతో మహిళా భక్తులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని అన్నారు. ఈవో వైఖరితో అర్చకులు, సిబ్బంది మధ్య సమ న్వయం లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో కరికె కర్నాకర్, నీల శ్రీనివాస్, కాపర్తి నాగ రాజు, అంజయ్య, మల్లారెడ్డి, పాపిరెడ్డి, నల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కమిటీ తీర్మానంతోనే తొలగించాం..

-పాలక మండలి చైర్మన్ భావండ్ల కృష్ణంరాజు, ఈవో రత్నాకర్‌రెడ్డి

గణపతి మండపం నిర్మాణం, ధ్వజస్తంభం ప్రతిష్ఠ కోసం పాలకమండలి తీర్మానంతోనే సిద్ధేశ్వ రాలయం ఎదురుగా ఉన్న తురాయి చెట్టును తొలగిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ భావండ్ల కృష్ణంరాజు తెలిపారు. ఆదివారం సిద్ధేశ్వరాలయం వద్ద పలువురు పాలక మండలి సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తురాయి చెట్టు వేర్లు చొచ్చుకుపోవటం మూలంగా పలు నిర్మాణాలకు ప్రమాదం పొంచి ఉందని, అలాగే ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న గణపతి ఆలయం ఆనుకొని ఉండటం మూలంగా భవిష్యత్తులో ఎలాంటి దుష్పరిణామాలు చోటు చేసుకోకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. చెట్టు కొమ్మలు ఒకవైపు ఎండిపోయి విరిగిపోయేలా ఉన్నాయని, భక్తులకు ఏమైనా అయితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈవో రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ చెట్టు తొలగింపులో తన ప్రమేయం లేదని, పాలకమండలి నిర్ణయాన్నే తాను అమలు చేశానని అన్నారు. సమావేశంలో డైరెక్టర్లు బేతి కృష్ణమూర్తి, పిడుగు కనకయ్య, నగేష్, కనకయ్య, నల్ల కిష్టయ్య, జూనియర్ అసిస్టెంట్ చల్లా రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన సత్తా చూపించాలి

● 'టీమాస్' జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రాజమౌళి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభంజన్ యాదవ్

రఘునాథపల్లి: తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచే పాలకులను మార్చే సత్తా సామాన్య ప్రజలకు ఉందని నిరూపించుకోవ్వాన సమయం ఆసన్నమైందని టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ సీహెచ్. రాజమౌళి అన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్యభవ న్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవే దిక మండల ఆవిర్భావ సమావేశానికి ఎడ్ల బాలమ్మ అధ్యక్షత వహిం చగా రాజమౌళితో పాటు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఇందిరా గాంధీ విగ్రహం నుంచి ఆర్యవైశ్య భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మాభిమానంతో పాటు ఆత్మగౌరవాన్ని పెంపొందించుకోవడానికే సుమారు 350 కులసంఘా లతో 'టీ-మాస్' ఏర్పడిందని, అగ్రవర్ణాల అహంకారానికి తెలంగాణ



రఘునాథపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న టీ మాస్ నాయకులు

ఆత్మగౌరవంతోనే తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని, సబ్బండ జాతులు గుర్తించాలన్నారు. సామాన్యులకు సామాజిక న్యాయంతో పాటు సమగ్ర సంక్షేమ ఫలాలు అందలాలంటే సమాజంలో 90 శాతం ఉన్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే రాజ్యాధి కారం చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ప్రత్యేక తెలంగాణ వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, తాను కావల కుక్కలా ఉంటానని చెప్పిన కేసీఆర్ తర్వాత మాటమార్చారని అన్నారు. అగ్రవర్ణాల పాలకులకు ఓటు అనే ఆయుధం ద్వారా తగిన గుణపాఠం చెప్పాలనే లక్ష్యంతోనే టీ మాస్ ఆవిర్భవించిందని, సమాజంలో 90 శాతం ఉన్న మనం 10 శాతం ఉన్న అగ్రవర్ణాలకు రాజ్యాధికారం దక్క కుండా చేయడం పెద్ద కష్టం కాదన్నారు. కార్యక్రమంలో శాగ కైలాసం, ఉడుత రవి, కావటి యాదగిరి, ఆకుల వేణుగోపాల్, పొదల నాగరాజు, సింగారపు నర్సింగరావు, దుబ్బాక నర్సయ్య, మైలారపు వెంకటేశ్వర్లు, దావిద్, మడికంటి రేణుక, మారపాక నవ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

వడగండ్ల బాధితులకు పరిహారమేది?

● డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



రాంరాజుపల్లిలో కార్యకర్తలతో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ జంగా

దేవరుప్పుల: వడగండ్ల వర్షం కురిసి పంట నష్టపోయిన రైతులకు పరిహారమేదని డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాంరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల గాలులు వీచి వడగండ్లు పడి రైతులు పంటలు నష్టపోగా స్థానిక శాసన సభ్యులు, కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందిస్తామని ఓదార్చి వెళ్లి పోయారని, ఇప్పటివరకు పరిహారం అందలేదని అన్నారు. తాము పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు వడ్డీలేని పంట రుణం లక్ష, పావలా వడ్డీతో మరో లక్ష ఇస్తున్నామన్నారు. అతర్వాత రాంరాజుపల్లి, నీర్మాలలో గణేష్ విగ్రహాల వద్ద టెంకాయలు కొట్టి మొక్కుకున్నారు. సిగరాజుపల్లిలో కొంగరి కొండమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ కల్లెం మల్లయ్య, మాజీ సర్పంచ్ బోయిని లింగయ్య, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోతి ఉప్పలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడ ఎల్లయ్య, నాయకులు నల్ల శ్రీరాం, కాడబోయిన అయిలయ్య, క్రిష్ణ, రాజు, నర్సయ్య, మహేం దర్ తదితరులు పాల్గొన్నారు.

చిలుపూర్ అంగడిని అభివృద్ధి చేస్తా

వ్యాపారుల కోసం సీసీ ప్లాట్‌ఫాం, రేకుల షెడ్‌ల నిర్మాణం

ఆగిపోయిన మండపాన్ని పూర్తి చేయిస్తా: ఎమ్మెల్యే రాజయ్య



చిలుపూర్ అంగడిలో కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

చిలుపూర్ : శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంతో పాటు ప్రతీ ఆది వారం నిర్వహించే అంగడి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్య తెలిపారు. ఆదివారం గుట్టకింది ఏరియాలో నిర్వహిస్తున్న అంగ డిని ఆయన పరిశీలించి, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగడిలో వ్యాపా రుల కోసం సీసీ ఫ్లాట్‌ఫాంలతో పాటు రేకులషెడ్లను నిర్మాణం చేపడతామన్నారు. అందుకోసం దేవాలయ అభివృద్ధి నిధులు రూ 1 కోటి 36 లక్షలను వినియోగిస్తా మన్నారు. ఆగిపోయిన భక్తుల కాలక్షేప మండప నిర్మాణ పనులను త్వరలో వేరే కాంట్రాక్టర్ ద్వారా పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో దేవా లయ చైర్మన్ మూల నాగరాజు, ఈవో చెరుకు జయశంకర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు ఆకుల కుమార్, మారపాక రవి, గుర్రం యాదగిరి, ఇల్లెందుల సుదర్శన్, సింగపురం జగన్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, పాగాల సంపత్‌రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి, బాలరాజు, ఎడ్ల వెంకటస్వామి, తాళ్లపల్లి సమ్మయ్య, సంపత్‌కుమార్, మామిడాల లింగారెడ్డి, జనగాం యాదగిరి, తాళ్లపల్లి వెంకటయ్య, గంగారపు రాజు, ఎడ్ల మల్లయ్య, దేవా లయ డైరెక్టర్లు గజ్జెల దామోదర్, పోతన రాజబాబు సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసం కమిటీలు..

స్టేషన్‌ఘన్‌పూర్: రైతుల సంక్షేమం కోసమే సమన్వయ కమిటీలని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి అధ్యక్షతన టీఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు సాగునీటి కల్పన కోసం దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామ రైతు సమన్వయ సమితి, మండల సమన్వయ సమితిలలో రైతుల సమ స్యలు తెలిసిన వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రమేష్‌నాయక్, ఎంపీపీ జగన్‌మో హన్‌రెడ్డి, జడ్పీటీసీ స్వామినాయక్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గంగదేవిపల్లిని సందర్శించిన సెయింట్‌మేరీ స్కూల్ విద్యార్థులు

గీసుగొండ: వరంగల్ రూరల్ జిల్లా గీసుగొండ మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిని ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో గల సెయింట్‌మేరీ హైస్కూల్ విద్యార్థులు సందర్శించారు. గంగదేవిపల్లికి జాతీయస్థాయిలో గుర్తింపు రావటానికి పలు అభివృద్ధి కమిటీల సహకారం ఎలా తోడ్పడిందో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కూసం రాజమౌళి, సింగిరెడ్డి జ్యోతిలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 140 మంది విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ జైమోన్ తోమోస్, కోఆర్డినేటర్ విజయ్‌పాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు జోసెఫ్, వెంకట రమణ, ప్రమీల, ప్రసాద్, రాకేష్, రమేష్, స్వాతి, నరేష్, ఫీల్డ్అసిస్టెంట్ గోపికృష్ణ పాల్గొన్నారు.

30న జానపద నృత్య పోటీలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఈనెల 30న జనగామ ఏకశిల బీఈడీ కళా శాలలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8 నుంచి 10 తరగతుల బాల, బాలికలకు జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌వో గౌసియా బేగం తెలిపారు. డీఈవో ఎస్.యాదయ్య నేతృత్వంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే పోటీలకు అన్ని స్కూళ్ల నుంచి విద్యార్థులను పంపించాలని కోరారు. 1.బాల, బాలికలకు సమాన అవకా శాలు, 2.పెద్దలను గౌరవించడం, ఆదరించడం, 3.పర్యావరణ పరిరక్షణ, 4. డ్రగ్స్ నివారణ, 5. యౌవన దశలో ఎదురయ్యే సవాళ్లు అధిగమిం చడం అనే అంశాలు జానపద నృత్యాల్లో ప్రతిబింబించాలన్నారు. ఒక్కో టీం 8 నుంచి 10 నిమిషాలు ప్రదర్శన ఇవ్వాలన్నారు. ఎవరి పాటను వారు పెన్‌డ్రైవ్‌లో తెచ్చుకోవాలన్నారు. వివరాలకు 9666681335, 7386777121 సెల్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.



కాకతీయ విశ్వవిద్యాలయం.. ఓరుగల్లు మణిదీపం

- అంచెలంచెలుగా అభివృద్ధి
- రెండు లక్షలకుపైగా విద్యార్థుల పాలిట దిక్సూచి
- వేలాది మందికి ఉపాధిమార్గం
- పరిశోధనల దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముమ్మందుకు..

కాకతీయ విశ్వవిద్యాలయం - ముఖ్యాంశాలు

ఆవిర్భావం	1976 ఆగస్టు 19
అంతకుముందున్న స్థాయి	1967లో ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్‌గా కేయూ ఉండేది.
1986 వరకు	కేయూ పరిధిలో వరంగల్ నగరంలో మూడు కళాశాలలు మాత్రమే ఉండేవి.
1986 నుంచి	వరంగల్‌తో పాటు ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని డిగ్రీ, పీజీ, సాంకేతిక, ప్రాచ్యవిద్యా కళాశాలన్నీ కేయూ పరిధిలోకి చేరాయి.
క్యాంపస్ విస్తీర్ణం	650 ఎకరాలు
పరిధిలోని కాలేజీలు	కేయూ కింద 18 కాన్‌స్టిట్యూయెంట్ కాలేజీలు, 485 అనుబంధ కళాశాలలు
ఫ్యాకల్టీలు	ఆర్ట్స్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, లా, ఫార్మాస్యూటికల్ సైన్సెస్, సైన్స్ అండ్ సోషల్ సైన్సెస్
బోధనా విభాగాలు	25
సాప్ డిపార్ట్‌మెంట్లు	15
అధ్యయన కేంద్రాలు	డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ స్టడీస్ సెంటర్, ఉమెన్ స్టడీస్ సెంటర్, తెలంగాణ స్టడీస్ సెంటర్, కాకతీయ అధ్యయన కేంద్రం.
కోచింగ్ కేంద్రాలు	సెల్ట్(సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్), నెట్ సెల్ (ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం రెమెడియల్ కోచింగ్), ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఇండియన్ సివిల్ సర్వీసు పరీక్షలు రాసేందుకు శిక్షణా కేంద్రం ఉన్నాయి.
బోధనా సిబ్బంది : 169	బోధనేతర సిబ్బంది : 444
విద్యార్థుల సంఖ్య : 2.25 లక్షలు	విదేశీ విద్యార్థులు: 112(11 దేశాలు)
స్కాలర్స్ సంఖ్య : 1200	

- హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ఎల్ఎల్ఎం నుంచి మిమిక్రీ దాకా 'దూరవిద్య'లో..

కేయూ దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో ఎన్నెన్నో కోర్సులు అందిస్తోంది. ప్రస్తుతం ఉన్న డిప్లొమా కోర్సుల్లో మిమిక్రీ, కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లిష్, సీఎల్ఐఎస్సీ, కంప్యూటర్ అప్లికేషన్స్, డ్రాయింగ్, వెబ్ డిజైనింగ్, బ్యూటిఫికేషన్, ట్యాలీ, నెట్ ప్రోగ్రామింగ్, డ్రాయింగ్, డీటీపీ, పీజీడీసీఏ, పీజీడీబీఎం, పీజీడీడీఎం ఉన్నాయి. దూరవిద్యా కేంద్రం అందిస్తున్న ఇతర కోర్సుల్లో సంస్కృతం, సోషియాలజీ, హెచ్ఆర్ఎం, రూరల్ డెవలప్‌మెంట్, ఎంఎస్‌డబ్ల్యు, ఎంఏ, ఎమ్మెస్సీ, ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ, ఎంసీజే, ఎల్ఎల్ఎం, ఎంబీఏ(రెగ్యులర్), ఎంసీఏ(రెగ్యులర్), ఎంఈడీ, బీసీజే, బీఈడీ, బీఎల్ఐఎస్సీ, ఎంఎస్సీ, సైకాలజీ, బీఏ, బీబీఎం, బీకాం(కంప్యూటర్స్) ఉన్నాయి.



నేడే 'న్యాక్' ఆగమనం

అడుగడుగో చదువుల కోవెల..
ఓరుగల్లు గడ్డపై ప్రసరించిన
విలువల వెన్నెల..
1976 ఆగస్టు 19న
తెలంగాణ మెరిసెను మిలమిల..
కేయూ ఆవిర్భావంతో
కూసింది చైతన్య కోయిల..
నాలుగు దశాబ్దాల సేవతో
దక్కింది 'న్యాక్' ఏ గ్రేడ్ కళ..
ఇక 'ఏ ప్లస్ గ్రేడ్'
సొంతమైతే వర్సిటీలో
వసతులు తళతళ..

- నేటి నుంచి కేయూలో నాక్ బృందం పర్యటన
- ముస్తాబైన వర్సిటీ క్యాంపస్
- సకల విభాగాలు సర్వ సన్నద్ధం

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్)

నేటి నుంచి మూడు రోజుల పాటు న్యాక్(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్) బృందం కేయూలో పర్యటించనుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఎన్‌సీ గౌతం నేతృత్వంలోని న్యాక్ బృందం కేయూ విద్యాబోధనా ప్రమాణాలు, మౌలిక వసతులపై వివరాలు సేకరించనుంది. కాగా, బృందం సభ్యులు ఆదివారమే వరంగల్‌కు చేరుకున్నారు. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో కేయూ వీసీ ఆర్.సాయన్న వర్సిటీ గత ఐదేళ్లలో సాధించిన ప్రగతిపై నివేదికను న్యాక్ బృందానికి అందిస్తారు. అనంతరం నాక్ సభ్యులు బృందాలుగా విడిపోయి కేయూలోని వివిధ విభాగాలను సందర్శిస్తారు. పుర ప్రముఖులు, పేరెంట్స్, పూర్వ విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని ముఖాముఖిగా కలుసుకుని అభిప్రాయాలన ు సేకరిస్తారు. క్రీడా విభాగం, గ్రంథాలయం, అధ్యయన కేంద్రాలు, ఎన్ఎస్ఎస్, ఫారిన్ రిలేషన్స్ విభాగం, యూనివర్సిటీ హెల్త్ సెంటర్లు, హాస్టల్స్‌ను సందర్శిస్తారు.

బృందం సభ్యులు వీరే..

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఎన్‌సీ గౌతం నేతృత్వం వహిస్తున్న న్యాక్ బృందంలో ఉన్న సభ్యులు వీరే..

- **గౌతం సన్యాల్ :** దుర్గాపూర్ ఎన్ఐటీ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న ఈయన న్యాక్ బృందం కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.
- **కన్హయ్య అహూజ:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉన్న అహల్య విశ్వవిద్యాలయం సోషల్‌సైన్సెస్ విభాగాధిపతి
- **ఏవీ సింగ్ మద్నావత్ :** జైపాల్ యూనివర్సిటీ ఆఫ్ రాజస్థాన్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి
- **సీహెచ్‌పీ పాండే :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ రాం మనోహర్ లోహియా అవధ్ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం డీన్
- **సంజీవ్ పురి :** చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్
- **వైకే గుప్తా :** ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మకాలజీ ప్రొఫెసర్

30న సెనేట్ హాల్‌లో కీలక సమావేశం

న్యాక్ బృందం పర్యటన సందర్భంగా సోమవారం సాయంత్రం కేయూ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 30న సాయంత్రం కేయూ సెనేట్‌హాల్‌లో జరిగే సమావేశంలో నాక్ బృందం తమ నివేదికను వీసీకి అందిస్తుంది. గతంలో 2009లో న్యాక్ కేయూకు ఏ గ్రేడ్ ఇచ్చింది. ఈనేపథ్యంలో వర్సిటీ ఉద్యోగులంతా ఉదయం 9గంటలకు విధులకు హాజరుకావాలని కేయూ రిజిస్ట్రార్ సూచించారు. ఉద్యోగులు సెలవుపై వెళ్లరాదని, తమ తమ విభాగాలకు అందుబాటులో ఉండాలన్నారు.

ముస్తాబైన క్యాంపస్..

న్యాక్ మూడు రోజుల పర్యటన కోసం క్యాంపస్ ముస్తాబైంది. అన్ని విభాగాలను సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాన రోడ్డుకు ఇరువైపుల రంగు రంగుల జెండాలను ఆవిష్కరించారు. అన్ని విభాగాల హెడ్‌లు తమ ప్రజెంటేషన్ ప్రిపరేషన్‌ను ముమ్మరంగా ప్రిపేరయ్యారు. క్యాంపస్‌లో ఇప్పటికే వర్సిటీ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణతో పీటీపీ ప్రజెంటేషన్ సిద్ధం చేశారు. కేయూ రిజిస్ట్రార్ న్యాక్ బృందం పర్యటన షెడ్యూల్‌ను ఆయా అధికారులకు ఇచ్చారు.

కేయూ పీజీ విద్యార్థులకు 'ఆరోగ్యమస్తు'

- రెండేళ్లకు రూ.65కే రూ.3 లక్షల ప్రమాద బీమా
- కేయూ, శాతవాహన వర్సిటీల పరిధిలో వర్తింపు
- విద్యార్థుల సంక్షేమార్థం సరికొత్త పథకం
- మల్టీపర్పస్ కార్డుల జారీకి సన్నాహాలు

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్): కాకతీయ యూనివర్సిటీ పీజీ విద్యార్థులకు రూ.65కే రెండేళ్ల పాటు ప్రమాదబీమా కల్పించనున్నారు. వర్సిటీ ఉన్నతాధికారులు, అడ్మిషన్ల అధికారుల ప్రత్యేక చొరవతో ఈ పథకం అమల్లోకి రానుంది. కాకతీయ యూనివర్సిటీతో పాటు, కరీంనగర్‌లోని శాతవహన వర్సిటీ విద్యార్థులకూ పథకాన్ని వర్తింపజేయనున్నారు. విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారంతో మల్టీ పర్పస్ ఐడెంటిటీ కార్డులను అందించనున్నారు. న్యూఢిల్లీలోని హెల్త్‌గ్రూప్ అనే బీమా సంస్థ ఆధ్వర్యంలో ఈ సౌకర్యం లభిస్తోంది. దీని ద్వారా కేయూ, శాతవాహన వర్సిటీల్లో దాదాపు 14వేల మందికి లబ్ధి చేకూరనుంది. ప్రమాదంలో చనిపోతే రూ.3 లక్షలు, అంగవైకల్యం పొందితే డాక్టర్ల సిఫార్సుల మేరకు డబ్బులు బాధిత విద్యార్థుల కుటుంబాలకు అందుతాయి. అడ్మిషన్ల సమయంలో అడ్మిషన్ ఫీజుతో కలిపి గ్రూప్ ఇన్స్యూరెన్స్ కోసం రూ.65 సేకరించి, జమచేస్తారు. కేయూలో చదువుతూ ప్రమాదవశాత్తు పలువురు విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉండేందుకు కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న, అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్‌లు ఈ పథకాన్ని రూపొందించారు. త్వరలో ఎంఫిల్, పీహెచ్‌డీ విద్యార్థులకూ ఇన్సూరెన్స్ కల్పించనున్నారు.

న్యాక్ మార్కులు దక్కే అవకాశం

నేటి నుంచి మూడు రోజుల పాటు న్యాక్ బృందం కేయూలో పర్యటించనుంది. స్టూడెంట్ వెల్ఫేర్ స్కీం కింద విద్యార్థులకు అందిస్తున్న ప్రమాద బీమా సౌకర్యం గురించి తెలుసుకోనుంది. ఈ పథకం వర్సిటీకి న్యాక్ నుంచి మార్కులు సంపాదించి పెట్టే అవకాశాలున్నట్లు భావిస్తున్నారు.

విద్యార్థులకు ఆదుకొనే సంకల్పంతోనే..

ఆపదలో ఉన్న విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలనే సంకల్పంతోనే కేయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆర్.సాయన్న నిర్ణయం మేరకు విద్యార్థులకు గ్రూప్ ఇన్స్యూరెన్స్ కల్పించాం. న్యాక్‌లో దీనికి ప్రత్యేక గుర్తింపు దక్కుతుందని భావిస్తున్నాం.

- ప్రొఫెసర్ వి.రవీందర్, కేయూ అడ్మిషన్ల విభాగం డైరెక్టర్

జైలు నిర్మాణ ప్రతిపాదన
'ఉనికి'లో ఉన్నట్టా లేనట్టా?

- ఉనికిచర్లలో సెంట్రల్ జైలు నిర్మాణం దిశగా పడని అడుగులు
- సాక్షాత్తూ జైళ్లశాఖ డీజీ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించినా ఫలితం శూన్యం

ధర్మసాగర్(వరంగల్ అర్బన్ జిల్లా) : ఉనికిచర్లలో సెంట్రల్ జైల్ నిర్మాణం జరుగుతుందా ? లేదా ? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. నగరంలోని సెంట్రల్ జైల్‌ను ఉనికిచర్లకు తరలించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములను గుర్తించారు. ఈ క్రమంలో ఉనికిచర్ల 54వ డివిజన్‌లోని సర్వేనంబర్ 325లోని 118 ఎకరాల విస్తీర్ణంలోని స్థలాన్ని జైళ్ల శాఖ డీజీ గతంలో సందర్శించారు. అసైన్డ్ చేసిన భూమి జైలు నిర్మాణానికి అనుకూలంగా ఉందా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. జైలు నిర్మాణానికి భూమి అనుకూలంగా ఉందంటూ నిర్ధారణ చేశారు. దీంతో ఆగమేఘాలపై రెవెన్యూ అధికారులతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు భూసర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి అందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా నగరానికి సమీపాన, జైల్ నిర్మాణానికి సరిపోయేంత భూమి ఉనికిచర్లలో ఉందని అధికారులు నివేదికలో ప్రస్తావించారు. ఇది జరిగి ఆరు నెలలు గడిచినా నేటికీ సెంట్రల్ జైల్ నిర్మాణం దిశగా అడుగులు పడలేదు. దీంతో జైలు నిర్మాణ ప్రతిపాదన ఉందా? రద్దవుతుందా? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

టెక్స్‌టైల్ పార్క్ అన్నారు.. మొహం చాటేశారు..

గతంలో ధర్మసాగర్ మండలం ముప్పారం, దేవునూర్ గ్రామాలలో టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణానికి సుమారు రెండు గ్రామాలలో ప్రభుత్వ భూమిని గుర్తించారు. రెవెన్యూ అధికారి, కలెక్టర్ నుంచి రాష్ట్రస్థాయి అధికారుల వరకు ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించారు. నెలల తరబడి జిల్లాలో ఉన్న రెవెన్యూ అధికారులతో ప్రత్యేక జీపీఎస్ సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదికను అందజేశారు. చివరకు.. టెక్స్‌టైల్ పార్క్‌ను ధర్మసాగర్ మండలం నుంచి గీసుకొండకు తరలించారు. ఇదే తరహాలో ఉనికిచర్లలో నిర్మించతల పెట్టిన సెంట్రల్ జైల్ తరలిపోతుందా? అనే సందేహం అలుముకుంది.



ఉనికిచర్లలో జైలు నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలం

సిటిజన్ ఫోరం.. సేవా సైన్యం

- ప్రజా భాగస్వామిక చైతన్య వేదికగా కార్యక్రమాలు
- 2001 నుంచి లాభాపేక్ష లేని సేవలకు శ్రీకారం
- రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ వినయ్‌కుమార్‌సింగ్ నేతృత్వంలో ఏర్పాటు
- నేడు నగరానికి ఐజీ రాక

సంగెం(వరంగల్ రూరల్ జిల్లా)

"ఒకే మాట, ఒకే వేదిక, ఒకే లక్ష్యం" నినాదంతో అడుగులేస్తూ.. సామాజిక రుగ్మతలను తరిమికొడుతూ.. ప్రజలు, అధికారులకు వారి బాధ్యతలను గుర్తుచేస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోంది సిటిజన్ ఫోరం. 2001లో ఆవిర్భవించిన నాటి నుంచి నేటిదాకా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోందీ సంస్థ. జైళ్ల శాఖ ఐజీ వినయ్‌కుమార్‌సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ఫోరంలో ఉత్సాహవంతులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తున్నారు.. వరంగల్ నగరంలో స్థానిక సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ సంపత్ నేతృత్వంలో రాజకీయ ప్రమేయం లేని ఎన్జీవోలు, విశ్రాంత ఉద్యోగులు, సామాజిక వేత్తలతో 2017 మేలో 40 మంది సభ్యులతో సిటిజన్ ఫోరం ఏర్పాటైంది. దీనికి నేడు ప్రతి మండలంలో, గ్రామాల్లో కనీసం 10 మందితో కమిటీలు ఉండటం విశేషం. ప్రజల నుంచి, ప్రభుత్వం నుంచి ప్రయోజనాన్ని ఆశించకుండా వీరు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు.

బృహత్తర లక్ష్యాలివీ..

- గ్రామాల్లో బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించి, పాఠశాలకు వెళ్లే విధంగా ప్రోత్సహిస్తారు.
- అభాగ్యులను చేరదీసి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారు.
- మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యతలను సిటిజన్ ఫోరం గ్రామ కమిటీలకు అప్పగిస్తారు.
- వైద్య, విద్య లక్ష్యాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.
- యువతకు ఉపాధి మార్గాలపై అవగాహన కల్పిస్తారు.
- నెలకోసారి గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సమావేశం నిర్వహిస్తారు.

పర్యటన వివరాలివీ..

సిటిజన్ ఫోరం పనితీరుపై గ్రామ, మండల కమిటీలతో సమావేశం అయ్యేందుకు ఆ సంస్థ వ్యవస్థాపకుడు, జైళ్లశాఖ ఐజీ వినయ్‌కుమార్‌సింగ్ నేడు(సోమవారం) వరంగల్ నగరానికి వస్తున్నట్లు ఫోరం జిల్లా కమిటీ సభ్యులు బాలరాజు, మంజుల, రమాదేవి, మండల పరశురాములు, సుల్తానా,వీరభద్రరావు తెలిపారు. వరంగల్ నుంచి జయశంకర్ జిల్లా భూపాలపల్లిలో జరిగే సిటిజన్ ఫోరం సమావేశంలో ఆయన పాల్గొంటారు. అక్కడే రాత్రి బస చేసి, మంగళవారం ఉదయం వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కళాశాలలోని ఎన్ఆర్ఐ భవనంలో జరిగే సిటిజన్ ఫోరం సమావేశంలో ఐజీ పాల్గొంటారు. ఈసందర్భంగా సభ్యులకు పలు సూచనలు, సలహాలిస్తారు. సభ్యుల సలహాలను కూడా స్వీకరిస్తారు.



మహాముత్తారం మండలంలో గుడుంబా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు(ఫైల్)

నడిరేయిలో.. నల్లదందా

- అర్ధరాత్రి నల్లబెల్లం ఎగుమతి, దిగుమతులు
- పోలీసుల కళ్లుగప్పి రవాణా
- వరంగల్, మంథని కేంద్రంగా వ్యాపారుల కార్యకలాపాలు
- జయశంకర్ జిల్లాకు రోజూ 3 లారీల లోడ్..
- గుడుంబా తయారీదారులకు బెల్లం మాఫియా అండదండలు

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

అర్ధరాత్రి.. ఈ పదం వినగానే గుర్తుకొచ్చేది చిమ్మ చీకటి.. నిశ్శబ్దం రాజ్యమేలే సమయం.. తమ దందా సరిగ్గా ఆ సమయంలోనే మొదలవుతుంది అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు నల్లబెల్లం వ్యాపారులు. జయశంకర్ జిల్లాలోకి కొబ్బరిబోండాలు, ఇతరత్రా సరుకుల మాటున నల్లబెల్లం లోడ్ లారీలు, డీసీఎంలలో వస్తోంది, పోతోంది.. రాత్రివేళ పోలీసుల పెట్రోలింగ్ వాహనాల తాకిడి తగ్గగానే నల్లబెల్లం ఎగుమతి, దిగుమతి దర్జాగా జరిగిపోతోంది.. ఈవిషయం కొందరు ఎక్సైజ్ అధికారులకు తెలిసినా మూగనోము పట్టినట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం.

జయశంకర్ జిల్లాలో బెల్లం దందా మళ్లీ మొదలైంది. గుట్టుచప్పుడు కాకుండా బెల్లం మాఫియా బేరం సాగిస్తోంది. జిల్లాకు వరంగల్ నగరం నుంచి రోజూ మూడు లారీల నల్లబెల్లం దిగుమతి అవుతున్నట్లు తెలుస్తోంది. గుడుంబా అమ్మకాలు, తయారీపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో వ్యవహారం ఒకింత సద్దుమణిగినట్లే కనిపించింది. తాజాగా రెండు నెలల క్రితమే బెల్లం వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా నల్లబెల్లం దందాకు తెరతీశారు. బెరుకులేకుండా ఏటూరునాగారం ఏజెన్సీ పరిధిలోని తండాలకు, మైదాన ప్రాంతాల్లోని పలు గ్రామాలకు నల్లబెల్లాన్ని సరఫరా చేస్తూ, జేబులు నింపుకుంటున్నారు.

అలా కొంటున్నారు.. ఇలా అమ్ముతున్నారు..

- వ్యాపారులు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి బెల్లాన్ని క్వింటాలుకు రూ.3వేలకు కొంటున్నారు.
- జయశంకర్ జిల్లాలో రూ.6వేల నుంచి రూ.8వేల మధ్య ధరతో విక్రయిస్తున్నారు.
- లారీలు, డీసీఎంలలో కొబ్బరిబోండాలు, ఇతర నిత్యావసరాలతో కలిపి నల్లబెల్లాన్ని తరలిస్తున్నట్లు సమాచారం.
- పోలీసులు రాత్రి 11 గంటల వరకు పెట్రోలింగ్ చేసి స్టేషన్ ముఖం పట్టగానే బెల్లం మాఫియా రోడ్డెక్కి తమ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది.
- లారీ నల్లబెల్లం విక్రయిస్తే వ్యాపారులకు సుమారు రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షల లాభం వస్తోంది.
- ఇతర రాష్ట్రాల నుంచి బెల్లాన్ని వరంగల్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న గోదాములకు తరలించి, నిల్వ చేస్తున్నారు.
- వరంగల్‌లోని గోదాముల నుంచి పరకాల, ఏటూరు నాగారం, ములుగు, పస్రా ప్రాంతాల్లోని తమ ఏజెంట్ల వద్దకు నల్లబెల్లం లోడ్‌ను పంపిస్తున్నారు.
- భూపాలపల్లి, రేగొండ, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, గణపురం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన గుడుంబా తయారీదారులకు నేరుగా వరంగల్ నుంచి నల్లబెల్లం లోడ్‌ను పంపిస్తున్నారు వ్యాపారులు.
- పెద్దపల్లి జిల్లా మంథని నుంచి కూడా కాటారం, మహదేవపూర్, పలిమెల, మల్హర్, మహాముత్తారం మండలాలకు బెల్లం దిగుమతి అవుతున్నట్లు సమాచారం.
- చిట్యాల, గోవిందరావుపేట, మంగపేట, మల్హర్ మండలాల్లో గుడుంబా తయారీ, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.



గుడుంబా తయారీ కేంద్రంపై దాడి చేసిన పోలీసులు(ఫైల్)

తనిఖీల ఊసేది?

గుడుంబా తయారీ మానేసిన వారికి, పునరావాసం కింద ప్రభుత్వం రూ.2లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. అయినా చాలామందిలో మార్పు రావడం లేదు. తాము గుడుంబా దందా చేస్తే అంతకంటే ఎక్కువే సంపాదిస్తామన్నట్లుగా వ్యవహరిస్తున్నారు పలువురు. నల్లబెల్లం వ్యాపారులే గుడుంబా తయారీదారులకు అండగా నిలిచి ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించిన దాఖలాలు తక్కువే. నల్లబెల్లం నిల్వ కేంద్రాల సమాచారాన్ని సేకరించి, ఆయా రహస్య గోదాములను సీజ్ చేసిన సందర్భాలూ అరుదే. ఇప్పటికైనా ఆ దిశగా అడుగేయాలి.

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోషపడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.
- కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.
- బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన

జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. భాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి



సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియా ఎ/సి - శామీర్‌పేట
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL మల్టీప్లెక్స్ ఎ/సి - మల్కాజిగిరి
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
తాళ్లూరి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
హైటెక్ ఎ/సి - మాదాపూర్

జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్
SVC సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
నాగేంద్ర ఇంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం

కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
రంగ భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP.,

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



ASIAN CINEPRIDE లక్ష్మీకళ సినిప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
MULTIPLEX విజయలక్ష్మి మల్టీప్లెక్స్ ఎ/సి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
PVR ఫోరం మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR సెంట్రల్ మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - మాదాపూర్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ మల్టీప్లెక్స్ ఎ/సి - అమీర్‌పేట్
INOX జి.వి.కె. మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్

మరియు మీ అభిమాన థియేటర్లలో CONTACT: 9154578901

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN Shah Shahenshah షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM
SVC **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR - 2.00PM	ASIAN - 10.40, 1.40,7.25PM	T 11.15,6.15
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM	Cine Planet - 1.20	ASIAN - 10.40, 4.30,10.25PM
ASIAN - 4.40PM	MULTIPLEX - 10.15PM	SVC - 4.30,10.25
ASIAN - 1.40,7.30	GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM	S2 - 12.10, 3.15,6.25,9.40
ASIAN RADHIKA - 7.40PM		

శ్రీరాములు - మూసాపేట 2.30,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట

శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నరికేల్

వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

విజయవంతమైన 3వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

CINEPRIDE - మూసాపేట్ 2.40,9.00	Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
ASIAN - కూకట్‌పల్లి 1.40,10.25	Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
ASIAN అత్తాపూర్ 1.15,10.20	Cinépolis అత్తాపూర్ - 4.30PM
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM	TIVOLI - 1.20,7.00,10.15
ASIAN - ఉప్పల్ 10.50,4.40,7.25	Cine Planet కొంపల్లి 1.10,7.25PM
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15	దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
PVR మాదాపూర్ - 10.40PM	T ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
PVR పంజాగుట్ట - 4.00PM	MULTIPLEX ఎల్.బినగర్ - 4.15PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM	ASIAN హన్మకొండ 7.40, 10.40
INOX బంజారాహిల్స్ - 7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
INOX కాచిగూడ - 2.05PM	S2 - వరంగల్ 12.10,3.35,6.45PM
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 1.40PM	SVC ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00



PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
PVR ఎ/సి - 1.35,7.20,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR 10.30,2.20,4.30,7.35,10.45
INOX ఎ/సి - 2.00,4.35,10.15
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
Cinemax అమీర్‌పేట్ - 1.40,7.40
Cinemax ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis ఎ/సి - 1.30,10.20
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN - అత్తాపూర్ 1.30,10.20
ASIAN రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మీ** కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | **షెహన్ షా** - హెచ్ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కెజెఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		



అంజలి - సికింద్రాబాద్
PVR - కూకట్‌పల్లి | Cinépolis - కూకట్‌పల్లి
Cinemax - అమీర్‌పేట్ | Cine Planet - కొంపల్లి
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN **శ్రీదేవి** మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN **గీతా** మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50	ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35	లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50	ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM	ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20	ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM	ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
Cinemax ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40	సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
Cinemax ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55	ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM	ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45	ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM	
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30	

MULTIPLEX **విజయలక్ష్మి** - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC **మహాలక్ష్మీ** 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System


PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ఇసిఐఎల్ - 2.15,9.15	Cinetown - మియాపూర్ 2.30PM
ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారాహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
Cinépolis - అత్తాపూర్ 7.35PM		

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	రంగ ఎ/సి - కోదాడ
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	**ఆదిలాబాద్**
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	మహేశ్వరి - ఆదిలాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	శ్రీనివాస - మంచిర్యాల
ఖమ్మం	**నిజామాబాద్**	బాబా - నారాయణ్‌పేట్	నారాయణ ఎ/సి - నిర్మల్
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	**మెదక్**
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	పరమేశ్వరి - కొత్తకోట	సీతారామ ఎ/సి- సిద్దిపేట
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	**నల్గొండ**	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	తిరుమల ఎ/సి- నల్గొండ	మోహన్ -జహీరాబాద్
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	శ్రీనివాస - మిర్యాలగూడ	**రంగారెడ్డి**
		తిరుమల - సూర్యాపేట్	లక్ష్మి ఎ/సి - తాండూర్
		వసుంధర - భువనగిరి	భవాని ఎ/సి - పరిగి

RAGHUVARAN IS BACK
నేడే చూడండి




సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC **మహాలక్ష్మి** - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇస్నోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

మూసాపేట్ 11.00,2.30,9.30	ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	Swapna కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	GLOBAL CINEMAS
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న
బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా - చింతల్
AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతీమ - కరీంనగర్
SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో | శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279



పరుగులు పెడుతున్న ప్రగతి చక్రం

- లాభాల బాట పట్టిన ఆర్టీసీ
- సత్ఫలితాలిస్తున్న సంస్కరణలు
- నష్టాల నుంచి గట్టెక్కుతున్న జనగామ డిపో

జనగామ టౌన్

జనగామ టీఎస్ఆర్టీసీ డిపో మెల్లమెల్లగా నష్టాల ఊబిలోంచి తేరుకుంటోంది. జిల్లాలో ఏకైక ప్రజారవాణా సంస్థగా ఉన్న టీఎస్ఆర్‌టీసీ డిపో రెండేళ్లుగా ఏడాదికి రూ.4 కోట్ల నష్టాల్లో చిక్కుకుని మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. కాగా, అధికారులు, కార్మికులు డిపో మనుగడను కాపాడేందుకు తీసుకున్న చర్యలు సత్ఫలిస్తుండటంతో క్రమేణా నష్టాలు తగ్గ తున్నాయి. దీంతో కార్మికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో 1972లో కేవలం 12 బస్సులతో ఆర్టీసీ డిపో ప్రారంభమైంది. 45 ఏళ్లుగా జనగామ ప్రాంతంలోని వందలాది గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించిన డిపో దాదాపు 20 ఏళ్ల పాటు కోట్లాది రూపాయల ఆదాయంతో కొనసాగింది. ఏడాదికి రూ.90 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు లాభాలు గడించింది.

ఆర్డినరీ బస్సులే అధికం...

జనగామ డిపో దశాబ్దాలుగా అధిక శాతం ఆర్డినరీ బస్సులతోనే మనుగడ సాగిస్తోంది. డిపోలో మొత్తం 121 బస్సులు ఉండగా ఎక్స్‌ప్రెస్‌లు 25, డీలక్స్‌లు-2 మాత్రమే కాగా మిగతావన్నీ ఆర్డినరీ బస్సులే ఉన్నాయి. మొత్తం 556 మంది సిబ్బంది ఉన్నారు. ఇందులో డ్రైవర్‌లు 210 మంది, కండక్టర్లు 242 మంది ఉండగా మిగతా వారిలో గ్యారేజ్, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు. డిపో పరిధిలో మొత్తం 29 రూట్లుండగా ప్రతిరోజు 360 ట్రిప్పుల బస్సులు నడుస్తున్నాయి. 14 వేల విద్యార్థి బస్ పాస్‌లు, 4వేల ఉచిత బస్‌పాస్‌లు, 2వేల వనితా కార్డులు, 3వేల క్యాట్ కార్డులు జారీ చేసి సంస్థ ప్రజలకు సేవలు అందిస్తోంది.

పదేళ్లుగా నష్టాలు... భారంగా డిపో నిర్వహణ

జనగామ ప్రాంతంలో పెరిగిన ప్రైవేటు వాహనాల జోరు, నిర్వహణ లోపాలు, సమ్మెలు, బంద్‌లు, అధ్వాన రోడ్లతో పదేళ్లుగా డిపో నష్టాల్లో కూరుకుపోయింది. దీనికి తోడు నిర్వహణ ఖర్చులు భారంగా మారాయి. డిపో రాబడి నెలకు రూ.3.50 కోట్లు కాగా, నిర్వహణ ఖర్చు రూ.4 కోట్ల పైచిలుకు కావడం కార్మికులు, అధికారులను బెంబేలెత్తించాయి. 2015-16లో రూ.3.80 కోట్ల నష్టం, 2016-17లో రూ.4 కోట్ల నష్టం రాగా 2017-18 సంవత్సరంలో చేపట్టిన సంస్కరణల ఫలితంగా నష్టాలు తగ్గి డిపో లాభాల బాట పట్టింది.

మనుగడ కోసం విశ్వయత్నాలు...

నష్టాల ఊబిలో కూరుకుపోయిన డిపోను గట్టెక్కించేందుకు అధికారులు, కార్మికులు సమష్టి కృషితో పలు సంస్కరణలు చేపట్టారు. డీజిల్ పొదుపు, నిబంధనలు, సమయపాలన, ప్రైవేట్ వాహనాలకు దీటుగా బస్ ట్రిప్‌లు నడపడం, ప్రయాణికులను ఆకర్షించేందుకు పలు పథకాలు, రాయితీలు ప్రకటించడం, డిపో పరిధిలో మెరుగుపడిన రోడ్లు, ఇతర శాఖలతో కలిసి ప్రైవేట్ వాహనాల నియంత్రణ, ఆర్టీసీపై విస్తృత ప్రచారంతో పాటు డిపోకు కొత్తగా 5 ఎక్స్‌ప్రెస్, రెండు డీలక్స్ బస్సులు రావడం, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడపడం లాంటి చర్యలతో నష్టాలు కొంతమేరకు తగ్గాయి. గతంలో మూడు నెలలకే రూ.1.50 కోట్ల నష్టం వచ్చే పరిస్థితి దాటి క్రమేణా లాభాల బాట పట్టింది. దీంతో అధికారులు, కార్మికుల్లో నూతనోత్సాహం నిండింది. గతంలో ప్రతిరోజు డిపోకు రూ.12 లక్షల ఆదాయం రావాల్సి ఉండగా రూ.8 లక్షలే వచ్చేవి. ప్రస్తుతం ప్రతి రోజు రూ.10.50 లక్షలకు చేరుకుంది.

నష్ట నివారణ చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి



- బి.శ్రీనివాసరావు, డిపో మేనేజర్

నష్టాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కొంత మేర సత్ఫాలితాలిస్తున్నా యి. లోపాలు సరిదిద్దే చర్యలు పకడ్బందీగా సాగిస్తున్నాం. త్వరలో మరో రెండు డీలక్స్ బస్సులు, వజ్ర బస్సులు డిపోకు రానున్నాయి, ప్రైవేటు వాహనాల నియంత్రణపై చర్యలు చేపడుతున్నాం. ప్రజా సంస్థ మనుగడకు అన్నివర్గాలు సహకరించాలి.

ప్రజా సంస్థను కాపాడుకుంటాం



- ఎల్ఎల్ భిక్షపతి, టీఎంయు డిపో సెక్రటరీ

ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించే ప్రజా సంస్థను కాపాడుకునేందుకు సమష్టి కృషి చేస్తున్నాం. నష్టాలు తగ్గించే ప్రత్యామ్నాయ మార్గాలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి ఆదాయం పెంచేందుకు సహకరిస్తాం. సామాజిక బాధ్యతగా ప్రజా సంస్థ పరిరక్షణకు పాటుపడుతాం.

ప్రజలు సంస్థను కాపాడేందుకు సహకరించాలి

- లింగం జనార్దన్‌రెడ్డి, రైతు నేత, జనగామ



ప్రజలకు సురక్షిత రవాణా సౌకర్యం కల్పించే ప్రజా సంస్థ ఆర్టీసీని కాపాడటం సామాజిక బాధ్యతగా భావించాలి. ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణంపై ప్రజల్లో అవగాహన పెరగాలి. అన్ని వర్గాలు సంస్థ మనుగడ కాపాడేందుకు చేయూత అందించాలి. సంస్థ యాజమాన్యం నిర్వహణలో ఉన్న లోపాలు సరిదిద్దుకోవాలి.

29న సిద్ధేశ్వరాలయ హుండీ లెక్కింపు

బచ్చన్నపేట : సిద్ధేశ్వరాలయ హుండీ లెక్కింపు ఈ నెల 29న ఉంటుందని పాలకమండలి చైర్మన్ బావండ్ల కృష్ణంరాజు, ఈవో రత్నాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్, మండల ఉన్నతాధికారుల సమక్షంలో లెక్కింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

వనదేవతలను దర్శించుకున్న భక్తులు



← సమ్మక్క తల్లిని దర్శించుకుంటున్న భక్తులు

మేడారం(జయశంకర్ జిల్లా) : మేడారం సమ్మక్క-సారలమ్మలను ఆదివారం భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ముందుగా జంపన్నవాగు వద్దకు చేరుకుని స్నానాలు చేశారు. అమ్మవార్ల గద్దెల వద్దకు చేరుకుని గిరిజన సంప్రదాయం ప్రకారం పసుపు, కుంకుమ, బెల్లం(బంగారం),చీరసారె, పూలు, పండ్లు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు కురుస్తుండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో పరదాలను ఏర్పాటు చేశారు.